

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



Contact Number
9059328777

రంగారెడ్డి మంగళవారం 27-01-2026 సంపుటి: 01 సంచిక :223 వేల: 2 రూ పేజీలు :08 ఎడిటర్: కట్ట హిమ పావని


Ranga Reddy Tuesday 27-01-2026 Volume :01 Issue: 223 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani






# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా
- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ, -జనవరి 26 నేటి దర్శిని**

దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు.

-మిగతా 2 లో







# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బీజేపీ కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్

**హైదరాబాద్, -జనవరి 26 నేటి దర్శిని**

రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

-మిగతా 2 లో

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

## గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరు



**హైదరాబాద్, -జనవరి 26 నేటి దర్శిని**

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని..

-మిగతా 2 లో



## భారత్ నూలుపై సుంకాలు

# విధించాల్సిందే

- బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్
- లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరిక

**ఢాకా,-**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని

-మిగతా 2 లో

# అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు



**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ

-మిగతా 2 లో

## స్వాతంత్ర ఉద్యమ

# చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత బీజేపీది
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పీసీసీ చీఫ్



2 లో



# భారత్ ఎఫెక్ట్

- పాకిస్తాన్‌కు షాకిచ్చిన యూఏఈ..
- కీలక ఒప్పందం రద్దు

**న్యూడిల్లీ- -జనవరి 26 నేటి దర్శిని**

అంతర్జాతీయంగా ఇండియా ఎంత పవర్‌ఫుల్లో చెప్పడానికి ఈ ఘటన ఒక నిదర్శనం. యూఏఈ ప్రెసిడెంట్ ఇండియా టూర్ ముగించుకుని వెళ్లిన వారం రోజుల్లోనే పాకిస్తాన్‌కు షాకిచ్చారు. పాకిస్తాన్‌తో చేసుకున్న ఎయిర్‌పోర్ట్ ఒప్పందాన్ని యూఏఈ రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ డీల్ రద్దుకు భారత్‌తో యూఏఈ కుదుర్చుకున్న ఒప్పందమే కారణం అనే ప్రచారం జరుగుతోంది. గత వారం యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ ఇండియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇండియాలో ఆయన మూడు గంటలు మాత్రమే ఉన్నారు. ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. కానీ, ఈ మూడు గంటల్లోనే

-మిగతా 2 లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి



- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి
- కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, -జనవరి 26 నేటి దర్శిని**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

-మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# మరో కీలక పరిణామం

- బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు
- 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని నోటీసులు



2 లో

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మొదటి తరువాయి

రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

మొదటి తరువాయి

దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

## అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

మొదటి తరువాయి

అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

మొదటి తరువాయి

సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## భారత్ ఎఫెక్ట్

మొదటి తరువాయి

ఇండియా-యూఏఈ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయని రెండు దేశాలు ప్రకటించాయి. ఇదే సమయంలో గతంలో పాకిస్తాన్‌తో యూఏఈ కుదుర్చుకున్న ఎయిర్‌పోర్ట్ డీల్‌ను రద్దు చేసుకుంది. ఇస్లామాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను నిర్వహిస్తామని పాకిస్తాన్‌తో యూఏఈ గత ఏడాది ఆగష్టులో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. కానీ, తాజాగా ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. పాకిస్తాన్.. సరైన నిర్వహణ భాగస్వామిని చూపించకపోవడం వల్లనే ఈ డీల్ రద్దైనట్లు అధికారికంగా వెల్లడించింది. కానీ, దీని వెనుక అంతర్జాతీయ రాజకీయ కారణాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ఉన్న వివాదం కూడా మరో కారణంగా చెప్పుకోవచ్చు. పాకిస్తాన్.. సౌదీతోపాటు మరికొన్ని దేశాలను కలుపుకొని ఇస్లామిక్ నాటోను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది. సౌదీ అరేబియా ఉంది కాబట్టి.. ఇందులో ఆ దేశ ప్రత్యర్థి అయిన యూఏఈ ఉండబోదు. అందుకే దీనికి పోటీగా యూఏఈ.. ఇండియా, ఇజ్రాయెల్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. తాజాగా ఈ అంశంపై చర్చ జరిగినందునే పాకిస్తాన్‌కు యూఏఈ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇండియాకు మరింత దగ్గరయ్యేందుకు యూఏఈ.. పాక్‌తో డీల్ క్యాన్సిల్ చేసుకుంది. మరోవైపు యూఏఈ జైళ్లలో మగ్గుతున్న 900 మంది భారత ఖైదీలను విడుదల చేసేందుకు కూడా యూఏఈ అంగీకారం తెలిపింది.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

మొదటి తరువాయి

దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో



బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

### ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోదీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోదీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మొదటి తరువాయి

ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా



తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

**బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు**

**27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని నోటీసులు**



హైదరాబాద్,

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్,

హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత బీజేపీది
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పీసీసీ చీఫ్

హైదరాబాద్,



స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారం కోసం దారుణం.. వృద్ధురాలి హత్య...



- మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు కోసమే హత్య
- ఘటన స్థలంలోనే మృతదేహాన్ని పూడ్చివేసిన హంతకులు

**హాలియా, జనవరి26 (నేటి దర్శిని):** హాలియా మున్సిపాలిటీ దారుణం జరిగింది. బంగారమే ప్రాణం తీసింది... హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన సుంకి రెడ్డి అనసూయమ్మ సుమారు ( 65 ) వృద్ధురాలు గత 35 సంవత్సరాలుగా హాలియా పట్టణంలో నివసిస్తుంది. కాగా సదరు వృద్ధురాలు వ్యవసాయ కూలీ గా జీవనం సాగిస్తూ కష్టం చేసుకుని వచ్చిన డబ్బులను పొదుపు చేస్తూ చిన్న మొత్తంలో డబ్బును పోగు చేసుకుంది. కాగా హాలియా పట్టణంలో ఉన్న ఓ చిరు వ్యాపారి అనసూర్యమ్మ వద్ద డబ్బులు అప్పుగా తీసుకొన్నట్లుగా సమీప బంధువుల సమాచారం. కాగా అనసూర్యమ్మ శనివారం ఉదయం కూలికి వెళ్ళేందుకు బాక్స్ ను సిద్ధం చేసుకుంటున్న సమయంలో ఫోన్ కు ఓ వ్యక్తి కాల్ చేసి రమ్మని అడగగా పక్కనే ఉన్న వ్యక్తులు విన్నట్లుగా సమాచారం. సదరు ఫోన్ కాల్ తో అనసూర్యమ్మ వెళ్లి నేటికి తిరిగి రాకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై అనసూర్యమ్మ బంధువులు శనివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేసే క్రమంలో సీసీ ఫుటేజీల ఆధారంగా ఓ దుకాణంలోకి అనసూర్యమ్మ వెళ్లినట్లుగా నిర్ధారించుకున్నారు. ఒంటరి మహిళ గా ఉన్న అనసూయమ్మపై బంగారు ఆభరణాలపై కన్నేశారు. రేషన్ బియ్యానికి సంబంధించి అనసూయమ్మకు గతంలో 2000 రూపాయలు ఇచ్చారు.. పథకం ప్రకారం మూడు రోజుల క్రితం రేషన్ బియ్యానికి సంబంధించి మిగిలిన 300 రూపాయలను ఇస్తామంటూ రాములు.. అనసూయమ్మకు ఫోన్ చేశాడు. దీంతో అనసూయమ్మ డబ్బుల కోసం రాములు ఇంటికి వెళ్ళింది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోకి అనసూయమ్మ రాగానే ముగ్గురు కలిసి వెనకనుంచి తలపై బలంగా కొట్టారు. దీంతో స్పృహ కోల్పోయిన అనసూయమ్మ గొంతు కోశారు. ఆమె ఒంటిపై ఉన్న నాలుగు తులాల, గొలుసు, చెవి దిద్దులను తీసుకున్నారు. ఆ తర్వాత ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోనే గోతి తీసి వృద్ధురాలి మృతదేహాన్ని పూడ్చివేశారు. ఆ గుంతను గుర్తుపట్టకుండా ఉండేందుకు ఖాళీ బీరు, వాటర్ బాటిల్స్ ను వేసి ఉంచారు. అనసూయమ్మ ఒంటిపై నుండి తీసుకున్న బంగారు ఆభరణాలను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఫైనాన్స్ లో తాకట్టు పెట్టారు. వచ్చిన డబ్బులతో కొన్ని అప్పులను కూడా తీర్చేశారు. గుట్టు చప్పుడు కాకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లిన అనూసూయమ్మ కనిపించక పోవడంతో చుట్టుపక్కల వాళ్లతో పాటు బంధువులు కూడా ఆందోళన చెందారు.. హాలియా తోపాటు బంధువుల ఇళ్లలో కూడా వెతికారు. అయినా అనసూయమ్మ ఆచూకీ తెలియక పోవడంతో బంధువులు హాలియా పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అనసూయమ్మ ఇంటి నుండి బయటకు వెళ్లిన సీసీ ఫుటేజీని పరిశీలించారు. అనసూయమ్మ నేరుగా ఇంటి నుండి ధనలక్ష్మి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోకి వెళ్లినట్లు కనిపించింది. తిరిగి ఆ ఇంటి నుండి ఆమె బయటకు వచ్చిన ఫుటేజ్ మాత్రం కనిపించలేదు. దీంతో అనుమానించిన పోలీసులు రాములు, ధనలక్ష్మి కొడుకు సాయికుమార్ లను అదుపులో తీసుకొని విచారించారు. ఇంకేముంది డబ్బుల కోసం అనసూయమ్మను హత్య చేసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోనే పూడ్చి వేశామని నిందితులు నేరాన్ని అంగీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించాలి






- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ,జనవరి26 (నేటి దర్శిని):** దేవరకొండ మండలం వడ్త్యా తండ, చింతపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంశంపై నిర్వహించిన గ్రామసభలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే దిశగా తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దేశంలోని పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. పథకం పేరును మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా మహాత్మా గాంధీ ఆశయాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానపరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిధులలో కోతలు విధించడం, పని దినాలను తగ్గించడం, కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతూ, పేద ప్రజల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు.గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశానికి నిజమైన అభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ గారు చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయన పేరుతో నడుస్తున్న పథకాన్ని బలహీనపరచడం దేశానికి చేసిన ద్రోహమేనని ఎమ్మెల్యే గారు వ్యాఖ్యానించారు. వలసలను అడ్డుకోవడంలో, మహిళలు, దళితులు, గిరిజనులకు ఉపాధి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఈ పథకాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తెచ్చేలా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల హక్కులను కాపాడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి



చౌదర్పల్లి ఫోటో విజేత ఫస్ట్ ప్రైజ్ 50,000



సెకండ్ ప్రైస్ 25000 గడ్డ మల్లయ్య గూడ

- చౌదర్ పల్లి లో ఘనంగా ముగిసిన క్రికెట్ పోటీలు
- యువత క్రీడల్లో రాణించాలి!

**యాచారం, జనవరి 26,(నేటిదర్శిని):** క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఫ్యూచర్ సిటీ అదనపు సిపి చందన దీప్తి అన్నారు. మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో నవీన్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. యువత సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి టీం హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి చౌదర్పల్లి 50రుగుతుందని,శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని,క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు.క్రీడలు ఆడటం వల్ల అనేక రుగ్మతలు తొలగిపోతాయని అన్నారు. క్రీడల వల్ల స్నేహ,సంబంధాలు పెరుగుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్,గంజాయి, చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని సూచించారు. యువత క్రీడలవైపు ఆసక్తి చూపుతూ క్రీడల్లో రాణించి, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు. సైబర్ నేర,000, రెండో బహుమతి 25,000 గడ్డ మల్లయ్య గూడ టీమ్స్ గెలుచుకున్నాయి.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో మెరుగైన ప్రతిభను కనబరచాలన్నారు. క్రీడలతో స్నేహభావం ,గెలుపు ఓటములను సమానంగా తీసుకోవడం, ఏకాగ్రత పెగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలోయాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కేశమోని రాజు, ఉపసర్పంచ్ గొరిగే శ్రీశైలం, వార్డ్ సభ్యులు, ఆర్గనైజర్స్ కొమ్ము సురేష్, అమీర్పేట రాజు,మాద్దురి కృష్ణ రెడ్డి, లక్మల్ల ఆనంద్, వివిధ గ్రామల క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**గుర్రంపోడు,జనవరి26 (నేటి దర్శిని):** గుర్రంపోడు మండల బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసే రాజ్యాంగాన్ని కాపాడటమే బీ.ఆర్.ఎస్ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలతో రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న శక్తులను తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం బీ.ఆర్.ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, మాజీ ఎంపిటిసి కేసాని వెంకటరెడ్డి,నాగులవంచ నాగేశ్వరరావు,సర్పంచ్ నాగేష్ కామల రాములు,తరి రమేష్ చింతరెడ్డి రవీందర్ రెడ్డి వనమాల మహేందర్, సంకటగిరి బాబు, కుందారపు యాదగిరి, పోలేపల్లి యాదయ్య, లింగయ్య,వాకిటి చంద్రయ్య,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాలాపనతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుర్రంపోడు,జనవరి26 (నేటి దర్శిని):** గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఎన్. రమేష్ రెడ్డి, కారస్పాండెంట్ ఎన్. శిరీషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ప్రధానోపాధ్యాయులు జే. సంజీవ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గణతంత్ర దినోత్సవ ర్యాలీ తీశారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు.చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మన రాజ్యాంగం మన దేశానికి ప్రాణమని, ప్రతి విద్యార్థి దేశ సేవే లక్ష్యంగా జీవించాలని సూచించారు. కారస్పాండెంట్ శిరీషా మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడమే మా పాఠశాల లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, యాదగిరి, పవన్, రమేష్, నాగార్జున, గాయత్రి, గిరిపా, సంధ్య, చి. యమున, సబియా, స్వాతి, పి. యమున, నెలిమ, రేణుక, సిసింద్రి, రషీదా, మనస, రాజశేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పి.ఆర్.సి యూత్ ఆధ్వర్యంలో బోడుప్పల్ పాఠశాల విద్యార్థులకు ఉచిత బెల్టుల పంపిణీ



**ఉప్పల్,జనవరి26 (నేటి దర్శిని):** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పెంటా రెడ్డి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పి ఆర్ సి యూత్ ఆధ్వర్యంలో ఉచితంగా బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా మధుసురేంద్ర నాయుడు మాట్లాడుతూ, “మన పిల్లలకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం. ఇలాంటి చిన్న సహాయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, చదువుపై మరింత ఆసక్తిని కలిగిస్తాయి. సమాజం పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు ముత్యమాచారి, రామకృష్ణ రాజు, లింగయ్య, సంపత్ రెడ్డి, నవీన్, అజయ్, అరణ్, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆమనగల్లు వస్త్ర సంఘం ఆధ్వర్యంలో రెపరెపలాడిన జాతీయ జెండా..

**• జెండా ఎగరవేసిన వస్త్ర సంఘం అధ్యక్షుడు అవ్వారికిష్టయ్య..**



**ఆమనగల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్ పట్టణంలో 77వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని వస్త్ర సంఘ ఉపాధ్యక్షులు ,కోశాధికారి మరియు సంఘ సభ్యులతో కలిసి తమ కార్యాలయంలో అధ్యక్షుడు అవ్వారి కిష్టయ్య జెండాని ఎగరవేశారు. వస్త్ర సంఘ ఆఫీసును త్రివర్ణ పతాక తోరణాలతో స్వాతంత్ర సమరయోధుల ఫోటోలకు పూలమాలతో అందంగా ముస్తాబు చేశారు. జై జవాన్, జై కిసాన్ ,భారత్ మాతాకీ జై ,అంటూ నినాదాలు చేశారు. అందరికీ మిఠాయిలు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పున్న రామకృష్ణ, భీమనపల్లి నరేష్ ,అవ్వారి పాండు ,నక్క శివ ,పసుపుల సురేష్ ,చెరుకు సూర్యనారాయణ, గోదా సతీష్ ,శ్రీను ,బావండ్ల నరసింహ ,తరుణ్ ,బిందు శేఖర్ ,గోజే సురేష్, రచ్చ వెంకటేష్ ,వనం యాదయ్య ,దోర్నాల రాము ,గుర్రం యోగేశ్వర్ ,రాయల్ మెన్స్ వేర్ ,కళాంజలి డ్రెస్సెస్ ,గాజుల వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు

# కొండమల్లెపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

**కొండమల్లెపల్లి, జనవరి 26 ( నేటి దర్శిని):** మండల కేంద్రంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకల్లో భాగంగా కొండమల్లెపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేస్తూ, జాతీయ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తున్నది మన భారత రాజ్యాంగమేనని ఆయన కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మనదని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని



సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా, కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డులోని వెంకటేశ్వర మొబైల్స్ వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ యుగేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ-వెంకటయ్య, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎన్జీవో భవన్ మంచిర్యాల లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• జాతీయ పతాకం ఆవిష్కరించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**మంచిర్యాల జనవరి 26 (నేటి దర్శిని):** 77వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల్ జిల్లా ఉద్యోగులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలేపారు అలాగే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి ఆచరించాలని గుర్తు చేశారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్.కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య. అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు. కోశాధికారి సతీష్ కుమార్. ఉపాధ్యక్షులు శ్రీనివాస్. రాంకుమార్ తిరుపతి అంజయ్య కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శిలు





సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్. కార్యదర్శి అజయ్ ప్రశాంత్ లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్ కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలు గుర్తించి దేశాభివృద్ధి కృషి చేయాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** గణతంత్ర దినోత్సవం దేశ ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు గుర్తించి దేశాభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండా ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేడారంలో ఆకర్షణగా నిలిచిన న్యూజిలాండ్ దేశస్తుల నృత్యాలు ...!



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరలో న్యూజిలాండ్ దేశానికి చెందిన కళాకారులు హరిత హోటల్, గద్దెల ప్రాంగణం, వివిధ ప్రదేశాల్లో ఆ దేశానికి సంబంధించిన పాటలు పాడుతూ వినూత్న రీతిలో డ్యాన్సులు చేశారు. ఈ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి .వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులు న్యూజిలాండ్ దేశస్తుల నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వారికి సమ్మక్క, సారలమ్మ మెమొంటోలను అందజేసి సత్కరించారు.

# జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం ధర్మారంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతమాత, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలం 1947ఆగస్టు15న భారత దేశానికి విముక్తి కలిగితే, 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని,రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామని అత్యంత ప్రాధ్యాన్యత ఉన్న రోజుని దేశ ఐక్యతను, సమగ్రతను చాటే ఈ గణతంత్ర వేడుకను అందరు కలిసి కట్టుగా ఐక్యత బావంతో నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి మరియు జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధిలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకం: జి డబ్ల్యూ ఎం సి కమిషనర్



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ మహా నగర అభివృద్ధికి పారిశుద్ధ్య కార్మికులే కీలకమని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు .సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బల్దియా ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో శాశ్వత మంచినీటి వసతులు కల్పించుటకు రూపాయలు 516 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. జి డబ్ల్యు ఎం సి పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

# బాలిక నిష్పత్తి శాతం పెట్టడానికి చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** బాలికల నిష్పత్తి పెరగడానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో లో హెల్త్ స్టాల్ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. గర్భిణీ స్త్రీలు పుట్టబోయే బిడ్డ ఆడైనా మగైన సమానంగా ఆదరించాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట ప్రకారం నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు అబార్షన్ చట్ట వ్యతిరేకం అని పేర్కొన్నారు.

## ఎర్రగుంట మహిళా మండల్ భవనంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎర్రగుంట,జనవరి26(నేటి దర్శిని):** ఎర్రగుంట మహిళా మండల్ భవనంలో గణతంత్ర దినోత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఐక్యంగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు.వక్తలు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం దేశానికి గర్వకారణమని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల్ భవనం సీనియర్ సభ్యురాలు, బీజేపీ పార్టీ సీనియర్ నాయకురాలు బొడ్డు చెన్నమ్మ, ఆదిమల్ల భారతమ్మ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు), మహిళా మండల్ భవనం కమిటీ సీనియర్ నాయకురాలు, మహిళా గ్రూప్ లీడర్ బొడ్డు నిర్మల, మౌనిక, కే స్వర్ణలత, కే గౌరీ, తుంగ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్బంగా పిల్లలకు అల్పాహారం పంపిణీ చేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి








**ఎల్.బి.నగర్,జనవరి26 (నేటి దర్శిని):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసీ సభ్యులు సునీల్ దారాడే, సురేష్ ధావ్లే, స్వామి, ప్రభు, సంజయ్ ధన్నావత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ తరపున కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్?ను ఘనంగా సన్మానించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి అందిస్తున్న సేవల వల్ల తమ సంస్థతో పాటు ఎంతో మంది పిల్లలు ఆనందంగా ఉన్నారని హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేద పిల్లలకు సహాయం చేయడమే లక్ష్యంగా కృష్ణ గోపాల్ సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## తిరుమలగిరిలో బహుజన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తిరుమలగిరి (సాగర్),జనవరి26 (నేటి దర్శిని):** మండల కేంద్రం తిరుమలగిరిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని బహుజన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనుముల అంజి అధ్యక్షతన ఉత్సాహంగా జరిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతిఒక్కరిని గుర్తించి, ప్రతి సంవత్సరం వారి చేత జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమసమాజ నిర్మాణం కోసం అణగారిన వర్గాల అభివృద్ధికి సమాన అవకాశాలు కల్పించే విధంగా రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (వీజూ) శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, ఎస్కే సుభాని, పిట్టల కృష్ణ, రాపోలు సోమయ్య, కొచర్ల కోటేష్, ఇరిగి గోపి, దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి, దారా కృష్ణయ్య, మిట్టపల్లి శివకుమార్, చింతమళ్ళ వెంకటయ్య, జూపల్లి గోపి, పాతనబోయిన భాస్కర్, గుంటోజు వాసు, నర్సింగ్ వెంకన్న, ఎస్కే అక్రమ్, అనుముల వెంకటేశ్వర్లు తదితర సబ్బండ కులాల నాయకులు పాల్గొన్నారు..

## విద్యా వైద్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 20వేల ఇల్ల నిర్మాణానికి రూపాయలు 22, 500 కోట్లు
- వర్ధన్నపేట మున్సిపాలిటీలో 294 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి, ఎమ్మెల్యే , ఎంపీ



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** విద్యా వైద్య రంగాలలో పెద్దపీట వేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూపాయలు రెండు వందల కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో సుమారు 294 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్ స్టేడియం, సీసీ రోడ్డు,డ్రైనేజ్, పలు అభివృద్ధి పనులకు సమాచార రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను 40 శాతం పెంచడంతో పాటు విద్యార్థినులకు కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని, విద్యా,వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు.ఇల్లు లేని పేదల కోసం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 20 వేల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు వెచ్చించి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా ఏప్రిల్‌లో రెండో విడతలో కూడా పార్టీలకతీతంగా ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు.రైతులను రాజులను చేస్తామన్న మాటకు కట్టుబడి మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామని, రైతు బంధును రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని, తొమ్మిది నెలల్లో 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు.వర్ధన్నపేట మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించిన మంత్రి, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రక్రియలో 100 శాతం విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూనిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుతున్నాయంటే దానికి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. తాను గతంలో వైద్యురాలిగా పనిచేసిన ఏరియా ఆసుపత్రికి ఇప్పుడు సొంత భవనం నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కొందరు ధృతరాష్ట్రులు వర్ధన్నపేటలో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతున్నారు. గత పాలకులు ఈ నియోజకవర్గం పై సవతి ప్రేమ చూపారు.అన్నా అంటే నేను వున్నా అని అభివృద్ధి పనులు శ్రీను అన్నా ఇచ్చారు.యంగ్ ఇండియా స్కూల్, మున్సిప్ కోర్టు, స్పోర్ట్స్ స్టేడియం లాంటి పనులు శ్రీను అన్నా మంజూరు చేశారు.11 తండాలను మున్సిపాలిటీ నుంచి తీసి వాటిని గ్రామ పంచాయతీలుగా చేస్తామన్నారు.సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు కారుకూతలు కోస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, సమ్మెట మహేందర్ గౌడ్, పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల డివిజన్ , గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**మిడ్జిల్, జనవరి, 26 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలంలోని మంగళవారం రోజున మిడ్జిల్ మండలంలో గల 132/33 ఖ.ం సబ్ స్టేషన్లో మరమ్మత్తులలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 9 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయడం జరుగుతుంది..కావున మిడ్జిల్ మండల మరియు గ్రామ ప్రజలందరూ సహకరించగలరని వారు తెలియజేశారు,
ఎం. చంద్రశేఖర్
(ADE)OP.. జడ్చర్ల






ఆమనగల్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు , జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

**(నేటి దర్శిని ఆమనగల్ ప్రతినిధి)**

## మిడ్జిల్ గ్రామ పంచాయతీ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ముదిరాజ్

**మిడ్జిల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల కేంద్రంలోని 77 గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎడ్ల.శంకర్ ముదిరాజ్ జనవరి 26న 77 గణతంత్ర దినోత్సవానికి జరుపుకుంటున్నాము. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశ్యానికి మన రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడు మనం ఎల్లప్పుడూ రాజ్యాంగాన్ని గౌరవించాలి నేను భారతీయుడు అయినందుకు గర్వపడుతున్నాను మరియు నా దేశానికి నేను చాలా ప్రేమిస్తున్నాను ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు యువకులు నాయకులు పాల్గొన్నారు



RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ




**ఖమ్మం , జనవరి 26 (నేటి దర్శిని):** ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, 1950 జనవరి 26 తేదీ రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ గణతంత్ర దేశంగా మారింది. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం తేదీ కావున ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని దేశంలో మహనీయులు మేధావులు నిర్ణయించారు. ఆనాటి నుండి మన భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాసామ్యంకు ప్రాధాన్యత పై సందేశం ఇచ్చారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారత పౌరుడు గౌరవించాలని, ఇదే సమయంలో దేశ అభివృద్ధికి పాటుపడలని ఆయన పిలుపునిచ్చారు. దేశం లో నల్గొవా స్తంభంగా మీడియా ఉందని సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి, నానబాల రామ కృష్ణ, ఖమ్మం జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్, టీ.బీ.జె.ఎ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టీ.బీ.జె.ఎ జిల్లా కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, నగర ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా, కార్యదర్శి నాయిని స్వాతి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను, ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగిలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం, ఈ.సి రాంబాబు,పాగాయోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్, కుమార్, కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ, వి.నరేష్, పి.సంతోష్ కుమార్, టి.రామక్రిష్ణ, కె.నాగరాజు, సి.హెచ్.పూర్ణ చందర్, అల్లావుద్దీన్, మధు.బంక, ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

# హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**చింతపల్లి,జనవరి26 (నేటి దర్శిని):** చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో జరుగుతున్న 68వ హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ఆహ్వానం మేరకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి, సమాజంలో శాంతి--సామరస్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి ఈ ఉత్సవాలను జరుపుకోవడం సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం అన్ని మతాల పండుగలు, ఉత్సవాలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల విశ్వాసాలను కాపాడుతున్నదని అన్నారు. కురంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట మహేష్, దర్గా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్య భారతి హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**మిడ్జిల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల కేంద్రంలోని చైతన్య భారతి హై స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ఉత్సాపరిచే విధంగా ఉపన్యాసించారు. పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆలోచింపజేశాయి. విద్యార్థుల భవిష్యత్తును చర్చి దిద్దటలో ప్రేరణ పాఠశాల ముందంజలో ఉంటుందని మరొక్కసారి రుజువైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



చైతన్య భారతి హై స్కూల్ లో సంస్కృతిక కార్యక్రమాలు

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరణ చేసిన




- ఎస్పీ డి.జానకి ఐపీఎస్

**మిడ్జిల్, జనవరి 26 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు మరియు జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ మాట్లాడుతూ,రాజ్యాంగం మనకు అందించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలను గుర్తించాల్సిన అవసరం ఉందని, పోలీస్ సిబ్బంది అందరూ కూడా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబద్ధత, విలువలు, క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గణతంత్ర విలువలను కాపాడుకుంటూ సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చీదీ.రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, అధికారులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నకేశవ కాలనీ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నగణతంత్ర వేడుకలు..




**ఆమనగల్ జనవరి 26 (నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్ మండలంలోని మంగళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెన్నకేశవ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులతో కలిసి ఘనంగా జరుపు కున్నారు. అలాగే చెన్నకేశవ కాలనీలో కొత్తగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారిని పూలమాలలు శాలువాలతో సన్మానించి అభినందించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నిర్మల, పాఠశాలకు కుర్చీలను బహూకరిస్తామని అన్నారు. గ్రామ పెద్దలు ఓర్సు అయోధ్య విద్యార్థులకు బహుమతులను తన సొంత ఖర్చుతో సమకూర్చాడు. వార్డు మెంబరు శిరీష పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పండ్లను సొంత ఖర్చుతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు తలారి శ్రీను, ఏలే ఉమామహేశ్వరి, అంగన్వాడీ టీచర్ అనిత, వార్డు మెంబర్ ఓర్సు వెంకటేష్, సంపంగి ఆంజనేయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అన్వాడి విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులకు టై బెల్టులు అందజేసిన

- మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్

**మిడ్జిల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మిడ్జిల్ ఏడవ వార్డు మెంబర్ భాగం మంజుల వరుణ్ రాజు గారి సొంత నిధులతో మిడ్జిల్ మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకుమంజుల వరుణ్ రాజ్ దంపతులు టై బెల్టు లుఅందించడం అభినందనియం అని అన్నారు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అని ఉపాధ్యాయులను కోరారు, అందుకోసం అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కూడా ముందుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు మరియు ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు బరిగెల శ్రీలత ప్రభుదాస్, గుళ్ళ శ్రీశైలంముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు దానయ్య నాయకులు ఎదుల జగన్ గౌడ్,బిర్లా నాగయ్య,రవీంద్ర,కోట్ల శేఖర్, సురేష్ కుమార్,రాములు,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ జిల్లాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు తివర్ణ పతాకాన్ని ఎగరవేశారు .మండల కేంద్రాల్లో తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో,గ్రామపంచాయతీలో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ లో 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ కోట కుష్మహల్ వద్ద వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ,వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పథకాల పురోగతిని వివరించారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రభుత్వం శాఖలో ఉత్తమ సేవలందించిన 225 మంది ఉత్తమ అధికారులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ గ్రౌండ్స్ లో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ అంకిత్ కుమార్ ,ఆర్డీవో సుమ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజ్ ,నాయిని రాజేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.









ఉర్కొండ మండలం ఎంపిడిఓ కృష్ణయ్య గారికి బెస్ట్ ఎంపిడిఓ అవార్డుకు ఎంపికయ్యారు, వారికి సోమవారం రోజు మండల నాయకులు సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజయడం జరిగింది.

(నేటి దర్శిని ప్రతినిధి)మిడ్జిల్

## 77 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు..



**అమనగల్, జనవరి 26,(నేటి దర్శిని ప్రతినిధి)**
ఆమనగల్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. వివేక విద్యా భారతి పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు మరియు స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్య నాయక్, రామ్నుంతల మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, సైదులు గౌడ్ మరియు హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా,తెలంగాణ ఉపాధ్యక్షుడు యం డి జాంగిర్, గుత్తి బాలస్వామి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగురవేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే..



**ఆమనగల్, జనవరి 26,(నేటి దర్శిని ప్రతినిధి):**
ఆమనగల్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్, గాంధీజీ ,నెహ్రూ, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పాల్గొన్న

● ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





**మిడ్జిల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):**
ఉర్కొండమండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కే. రాజేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి జెండా పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొనడశీ జరిగింది,మరియు మండల ప్రధాన కార్యదర్శి పరశురాం,ఉపాధ్యక్షులు కొమ్ము శీను బూత్అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,సందీప్ కుమార్, మల్లేష్,కిట్టు,గోపి,అర్జున్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది

## చిల్వేర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మిడ్జిల్, జనవరి 26, (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామ సర్పంచ్ బోల్గం. నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగినది. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసి, గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కనిపిస్తుంది: వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

● తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే



**ఉమ్మడి వరంగల్, జనవరి 26(నేటి దర్శిని బ్యూరో):**
మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.15 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపనలు చేశారు. బి. ర్ కన్వెన్షన్ హాల్ నిర్వహించిన తొర్రూరు పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమా నాయక్, జిల్లా కలెక్టర్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొసంగిలో వైభవంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం





**గుర్రంపోడు, జనవరి 26 (నేటి దర్శిని):**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మొసంగి గ్రామంలో వెలసిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం సోమవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వేడుకలు అత్యంత కన్నులపండువగా నిర్వహించబడ్డాయి. వేద పండితులు కాటేపల్లి గిరిధర్ పంతులు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణాన్ని జరిపించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు మొసంగి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు, మహిళలు తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ నాయకులు గాలి రవికుమార్, రాధాకృష్ణ పంతులు, గడ్డం హనుమాన్ రెడ్డి, నామాల సురేందర్, నామాల సురేష్, మహేశ్వరం ప్రవీణ్ కుమార్, కామిశెట్టి రవి, రావులపాటి భాస్కర్, ప్రసాద్, గడ్డం దిలీప్ రెడ్డి, మర్రి బిక్షపతి, ఆడెపు బాబు, ఆర్.ఎస్. గౌడ్, సైదుమియా, రావుల శ్రీను తదితర ప్రముఖులు ఉన్నారు. కళ్యాణం అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాయకులు, గ్రామ పెద్దలు స్వయంగా దగ్గరుండి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎడ్ల పందాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎడ్ల పందాలను గ్రామస్తులు ఉత్సాహంగా వీక్షించారు. ఉత్సవాల నేపథ్యంలో మొసంగి గ్రామం మొత్తం శివనామస్మరణతో, కోలాహలంగా మారుమోగింది.

# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి26 (నేటి దర్శిని):**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించామని జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9 మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ స్ప్రాక్ ప్రేయర్లు, రోటవేటర్లు, పవర్ టిల్లర్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్వర్ణకార సంఘ కార్యాలయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్.బి.నగర్,జనవరి26(నేటి దర్శిని):**
రాష్ట్ర స్వర్ణకార సంఘ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘ అధ్యక్షులు శ్రీ వింజమూరి రాఘవాచారి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు శ్రీ మండలోజు భీష్మాచారి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరోజు రత్నమాచారి, రామదాసు లక్ష్మణాచారి, మైలవరం కేశవాచారి, వింజమూరి వెంకటాచారి, సుంకోజు పోతులూరాచారి, కర్ణెకంటి రామాచారి, ఎకెరాజ నర్సింహయ్య చారి, శివయ్య చారి, బాలేశ్ చారి, ఎం. గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతోష్ నగర్ స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాగరాజు చారి, దామోదర్, గిరిధర్ చారి, గోవర్ధన్ గార్లు మరియు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి, జనవరి26 (నేటి దర్శిని):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీ ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా పిల్లలకు బిస్కెట్స్, చాకలెట్స్, జ్యూస్ లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అజయ్, కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు ఫాతిమా, ప్రదీప్,కాలనీ సభ్యులు స్వామి, కనకరాజు, శ్రీనివాస్,అంజి,లక్కీ,గణేష్, నాయకులు జలంధర్,పులి కిరణ్, నరేష్,శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



**నిడమనూరు,జనవరి26 (నేటి దర్శిని):** నిడమనూరు పిఎసిఎస్ ఆఫీసులో డిసిసిబి డైరెక్టర్ నిడమనూర్ పాక్స్ చైర్మన్ విరిగినేని అంజయ్య జెండా ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ పాక్స్ , సీఈవో జానయ్య స్థానిక నాయకులు కోమటి వెంకన్న ఉన్నం ఈశ్వర్ ప్రసాద్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టి.డబ్ల్యూ.ఎం చైర్మన్ లక్ పతి కాట్రావత్



**హైదరాబాద్, జనవరి 26 (నేటి దర్శిని):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని టి.డబ్ల్యూ.ఎం చైర్మన్ శ్రీ లక్ పతి కాట్రావత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో టి.డబ్ల్యూ.ఎం సి.ఎం.ఓ పాయేటి బాబా వలి, టి.డబ్ల్యూ.ఎం మీడియా ఇంచార్జి గిరి దర్శనం పాల్గొన్నారు.

## IVO--NGO ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**తుంగతుర్తి,జనవరి26 (నేటి దర్శిని):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో ఇంటర్నల్ వాలంటరీ ఆర్గనైజేషన్ (IVO--NGO) ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు, గ్రామస్తులకు మిఠాయిలు, బిస్కెట్లు, చాకొలెట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి IVO--NGO వ్యవస్థాపక అధ్యక్షులు హజారి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయితీ 7వ వార్డు సభ్యురాలు హజారి మాలతి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మద్దెల మల్లయ్య, గట్టు శ్రీనివాస్, గుండగాని మహేష్, తాడూరి శ్రీను, మారోజు శంకర్, అక్కెనపల్లి గణేష్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుమలగిరి (సాగర్), జనవరి 26(నేటి దర్శిని):** తిరుమలగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు మరియు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఉత్సాహంగా జరిపారు. తిరుమలగిరి మండల ఎంఆర్ఓ కార్యాలయం మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ఎంఆర్ఓ అనిల్, తిరుమలగిరి గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ పెద్దలు షాగం నాగిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగయ్య, మచ్చ సాకార సంఘం ప్రతినిధి పిట్టల కృష్ణ, వార్డు సభ్యులు పసుపులేటి కృష్ణ, కటికల సౌందర్య, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనుముల అంజి, భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాంబాబు, రిటైర్డ్ పీటీ నరసింహారావు, ఎస్కే సుభాని, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.ఎస్ జీనియస్ స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కొండమల్లెపల్లి,జనవరి26 (నేటి దర్శిని):** మండల కేంద్రంలోని ఎస్.కె.ఎస్ జీనియస్ స్కూల్లో సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ దేశభక్తి స్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆయా రాష్ట్రాల వస్త్ర అలంకరణలో హాజరై అందరినీ అలరించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ విద్యార్థులు చేసిన ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎం.ఈ.ఓ యేకుల సామేలు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ.. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని, మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు సరిత్ , చిన్ని, మనీషా , సిబ్బంది ఫర్జాన ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, జనవరి 26 ( నేటి దర్శిని):** దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జాతీయ పతాకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, రాజ్యాంగా నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మరియు దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి గారు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా జరిగిన 77వ ఘణతంత్ర వేడుకలు ...

- **కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ప్రభాకర్.**
- **వేడుకలకు హాజరైన మాజీ ఎంపీపీ,ఉపసర్పంచ్ కొమ్మినేని ...**



**తల్లాడ ,జనవరి 26 ( నేటి దర్శిని):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ జాతీయ ఔనత్యాన్ని గురించి ప్రసంగించారు.మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు మాట్లాడుతూ నేటి సమాజం వ్యక్తిగతస్వలాభం కోసం పరుగులు తీస్తుందని.మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలతో ముడిపడి ఉన్నాయని ఆనాడు వ్యక్తిగత ప్రయోజనాలు ఆలోచించి ఉంటే నేడు మనం ఈ స్వేచ్ఛ జీవనాన్ని కొనసాగించే వాళ్ళమేనా అని ఆయన అన్నారు. ఏదేమైనా ప్రతి ఒక్కరు జాతీయత భావాన్ని పెంపొందించుకొని ఆనాటి దేశ సమైక్యతను చాటాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అప్పుడే అమరవీరుల ఆత్మబలి దానాలకు ఘన నివాళులు అర్పించినట్లు, అప్పుడే వారి ఆలోచన విధానాన్ని కొనసాగించినట్లు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయత భావం పెంపొందించుకొని దేశ సమగ్రతను పరిపుష్టం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రైతు వేదిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రైమరీ స్కూల్,అప్పర్ ప్రైమరీ స్కూల్,అంగన్వాడీ కేంద్రాలలో గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం,పులి వెంకట నరసయ్య,యువజన నాయకులు గోవిందు శ్రీనివాసరావు( ట్రాక్టర్), నాయకులు మారేళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య, షేక్ మదర్ సాహెబ్, గోవిందు సురేష్, ఇస్నపల్లి శ్రీనివాసరావు,కందుల నారాయణ, ఇసనపల్లి శ్రీనివాసరావు,దారా కృష్ణ, కొత్తపల్లి దానయ్య,ఇస్నపల్లి చిన్నకృష్ణ నరేష్ నరసింహారావు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవరి 26 ( నేటి దర్శిని):** నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలోలిస్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ జాతీయ జెండా ని ఎగరవేయడం జరిగింది తదుపరి ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతగా వర్షిని మహాత్మా గాంధీ గా చంద్రశేఖర్ రెడ్డి అంబేద్కర్ గా యశ్వంత్ నాయక్ తెలంగాణ తల్లిగా పల్లవి అంతేకాకుండా సరస్వతి దేవి ,ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, డాక్టర్, లాయర్, టీచర్, సైనికుడు, రైతు మరియు మదర్ తెరిసా వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఇట్టి సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు రాజ్యాంగ ద్వారా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగపరచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి మహేష్ సైదులు మొయినుద్దీన్ పరమేష్ ఇంద్రారెడ్డి నాగరాజు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. నిత్య జాతీయ గీత ఆలాపన కమిటీ బహుమతులు అందజేత స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం లో వివిధ రకాల వేషాధారణలతో అలరించిన విద్యార్థినీ విద్యార్థులకు నిత్య జాతీయ గీత ఆలాపన కమిటీ, త్రిపురారం అధ్యక్షుడు శ్రీ బైరం శ్రీనివాస్ గారి చే బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి మరియు నిత్య జాతీయ గీతాలాపన కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది


Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, RNI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365